ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 215 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 12 నవంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


### సుప్రీం చీఫ్ జస్టిస్‌గా
## సంజీవ్ ఖన్నా ప్రమాణం

ప్రమాణం చేయించిన
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
హాజరైన ప్రధాని మోడీ,
రాజ్‌నాథ్ సింగ్ తదితరులు



2లో..




### కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో
# మైనార్టీలే కీలకం



**మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను గెలిపించండి**
**మోడీ పరివారమో..గాంధీ పరివారమో తేల్చుకోండి**
**జాతీయ విద్యాదినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 11 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్, రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని ..మిగతా 2లో

### ఉద్రిక్తంగా
## ఫార్మా భూసేకరణ
**కలెక్టర్ తదితరులపై గ్రామస్థుల దాడి**



వికారాబాద్, నవంబర్ 11 (ప్రభాత ఉదయం): జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి జరిగింది. కలెక్టర్ తోపాటు పలువురు అధికారులను రాళ్లతో తరిమికొట్టారు. ఈ ఘటన దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో జరిగింది. ఫార్మా కంపెనీపై అభిప్రాయ సేకరణకు కలెక్టర్ ప్రతీక్ జైన్,కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పలువురు అధికారులు వెళ్లారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వాలంటూ రైతులను, గ్రామస్తులను కలెక్టర్, అధికారులు కోరారు. తాము భూములు ఇవ్వమంటూ ఒక్కసారిగా కలెక్టర్, అధికా రులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడి నుంచి వెళ్ళిపోతున్న ..మిగతా 2లో





## చేతకానప్పుడు హామీలు ఎందుకివ్వాలి?
**అడ్డగోలు నిర్ణయాలతో**
**రైతులు ఆగం అవుతున్నారు**
**ఏడాది పాలనలో**
**ఏం లాభం లేదు: కేటీఆర్**

హైదరాబాద్, నవంబర్ 11 (ప్రభాత ఉదయం): ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో చేతకాని హామీలు ఇచ్చారని, కానీ ఇప్పుడు అవి అమలు చేయాలంటే సీఎం రేవంత్‌కు తలపానం తొకకు వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేతకానప్పుడు అసలు హామీలు ఎందుకివ్వాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎగ్గొట్టడంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చేతకాని హామీలు ఇవ్వడమెందుకు, అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం ఎందుకని ప్రశ్నించారు. అడ్డగోలు నిర్ణయాలతో అన్నదాతను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం ..మిగతా 2లో

## తెలంగాణ ఏమీ కోల్పోలేదు
### ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి
**కేసీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సెటైర్లు**
**ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత**




హైదరాబాద్, నవంబర్ 11 (ప్రభాత ఉదయం): గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీ కోల్పోలేదని, ఓ కుటుంబంలో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామన్నారు. నియామకాల పక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ..మిగతా 2లో



## పాస్‌హోల్డర్లకు ఏసీ బస్సుల్లో 10 శాతం రాయితీ
**ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ప్రకటన**

హైదరాబాద్, నవంబర్ 11 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ లోని మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాస్ దారులకు ఆర్టీసి శుభవార్త తెలిపింది. తమ దగ్గర ఉన్న బస్ పాస్ తో లహరి, రాజధాని, గరుడ ప్లస్, ఈ-గరుడ, తదితర ఏసీ సర్వీసుల్లో ప్రయాణిస్తే టికెట్ లో 10 శాతం రాయితీని టీజీఎస్‌ఆర్టీసీ ప్రకటించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్‌ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ 10 శాతం డిస్కౌంట్ వర్తిస్తుంది. మెట్రో ఎక్స్ ప్రెస్ తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్ పాస్ దారులు ఈ రాయితీని పొందవచ్చు. వచ్చే ఏడాది జనవరి 31 వరకు 10 శాతం రాయితీ అమల్లో ఉంటుంది. హైదరాబాద్ లో దాదాపు 70 వేల వరకు మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాసులున్నాయి. వారిలో ..మిగతా 2లో

# కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం

**మొదటి పేజీ తరువాయి...**

సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని అన్నారు. వాటిని తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు.మోదీ వర్గం గెలిస్తే మైనార్టీలకు రక్షణ ఉండదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్ర, జార్ఖండ్?లో ఉన్న స్నేహితులకు, బంధువులకు కాంగ్రెస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. మోసాల బజారులో ప్రేమ దుకాణం తెరిచేందుకే రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చార్మినార్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి, హిందూ, ముస్లిం భాయి భాయి అని చాటారని చెప్పారు. అప్పుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కూడా సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద జెండా ఎగరవేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం భారతదేశంలోని అన్ని వర్గాలను కలుపుకొని



పోతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో షేర్వానీ వేసుకొని మీ మధ్య కూర్చొని బిర్యానీ తిన్నవాళ్లను నమ్మొద్దంటూ పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఇక్కడ గెలిచిన వాళ్లు ఢిల్లీ వెళ్లి మోదీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలు గెలువాలని అన్నారు.



# ఉద్రిక్తంగా ఫార్మా భూసేకరణ

**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్, అధికారుల వాహనాలను వెంబడించి రాళ్లు, కర్రలతో దాడికి యత్నించారు. ఈ దాడిలో అధికారుల పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ క్రమంలోలగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగ్గిచర్ల, పోలేపల్లి, హీకంపేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేసేందుకు మూడు వేల ఎకరాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు భూములను స్వచ్ఛందంగా ఇచ్చేశారు. అయితే లగ్గిచర్ల గ్రామంలో ముందుగా ప్రజాభిప్రాయసేకణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహించేందుకు అధికారులు యత్నించారు. అయితే గ్రామానికి దూరంగా ఉండటం వల్ల రైతులు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నించారు. ఇంతలోనే ఆందోళన మొదలైంది. ఈ క్రమంలో ఓ మహిళ.. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనుక నుంచి వచ్చి భుజంపై కొట్టింది. దీంతో ఆయన ముందకు తూలారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్థులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు తమ ఆందోళనను తీవ్ర తరం చేశారు. అధికారులకు సంబంధించిన మూడు కార్లను ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు జిల్లా కలెక్టర్‌ను గ్రామస్థుల బారి నుంచి రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఉద్రిక్తత కొనసాగుతోంది.



# తెలంగాణ ఏమీ కోల్పోలేదు

**మొదటి పేజీ తరువాయి...**

ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్ లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.



## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా
# సంజీవ్ ఖన్నా ప్రమాణం

న్యూఢిల్లీ, నవంబర్ 11 (ప్రభాత ఉదయం): భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

# చేతకానప్పుడు హామీలు ఎందుకివ్వాలి?

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. సంతోషంగా సాగిన వ్యవసాయాన్ని సంక్షోభంగా మార్చారని విమర్శించారు. నిన్న వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టారు, నేడు యాసంగి పెట్టుబడి సాయానికి పాతరేస్తారట అని ఫైరయ్యారు. దగా పాలనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతులకు రేవంత్ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో ఇంతకంటే దిక్కుమాలిన ఆలోచన ఇంకొకటి ఉంటదా అని విమర్శించారు. రేవంత్ ఏడాది ఏలికలో తెలంగాణ రైతుకు గోస తప్ప భరోసా లేనే లేదని ఎక్స్ వేదికగా వెల్లడిరచారు. ఎవరేంటో మరోసారి తేలిపోయిందని చెప్పారు. బీఆర్‌ఎస్ నినాదం, విధానం జై కిసాన్ అని, కాంగ్రెస్ పాలసీ ఎప్పటికీ నై కిసానే అని మండిపడ్డారు.

# పాస్‌హోల్డర్లకు ఎసి బస్సుల్లో 10 శాతం రాయితీ

**మొదటి పేజీ తరువాయి...**

ఎక్కువగా వీకెండ్ లో సొంతూళ్లకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలోనే బస్ పాసుదారుల సౌకర్యార్థం ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. సంస్థ అధికారిక వెబ్ సైట్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుని రాయితీని పొందవచ్చు. జనరల్ బస్ పాస్ దారులు 10 శాతం డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించు కోవాలని కోరుతున్నాం.' అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు.

# హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరిన కేటీఆర్

## టెండర్లపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేయనున్న కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 11 (ప్రభాత ఉదయం): ఢిలీకి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, అతని బృందంతో సోమవారం బయలుదేరారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కేటీఆర్ కలవనున్నారు. అమృత్ టెండర్ల విషయంలో కేంద్రమంత్రికి కేటీఆర్ ఫిర్యాదు చేయనున్నారు. అమృత్ టెండర్ల విషయంలో అవకతవకలు జరిగాయని సృజన్ రెడ్డిపై కేటీఆర్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రూ. 8,888 కోట్ల విలువైన టెండర్లను అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపణలుచేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి టెండర్లు ఇచ్చారని బీఆర్‌ఎస్ ఆరోపణలు చేస్తోంది. అమృత్ టెండర్లపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని కేటీఆర్ కోరుతున్నారు. కాగా.. తెలంగాణ రాష్ట్రంలో అమృత్ పథకం టెండర్లపై విచారణ జరిపి అక్రమాలు వెలికి తీయాలంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, టోచన్ సాహులకు ఆయన శుక్రవారం లేఖ రాశారు. దీనిపై విచారణ చేసి నిజనిజాలు నిగ్గుతేల్చాలని లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడే అవినీతిలో కేంద్రానికీ వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రులకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ట్విటర్ వేదికగా తెలియజేశారు.

# ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్

బెంగళూరు, నవంబర్ 11: కర్ణాటక ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ .. ఆ ఆరోపణలను నిరూపించాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ సవాల్ విసిరారు. ఆరోపణలు నిజమని రుజువైతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. నిరూపించలేకపోతే మోదీ రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, రెండు రోజుల క్రితం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ మాట్లాడుతూ.. కర్ణాటక ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం జరిగిందని, ఆ సొమ్మును మహారాష్ట్ర, ర%ఖ%ర?ండ్‌లో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ వాడుకుంటోందని ఆరోపించారు. 'ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. ఆ రాష్ట్రం కాంగ్రెస్ రాజ కుటుంబానికి డబ్బులు అందించే ఏటీఎంగా మారిపోతుంది. ఇప్పుడు కాంగ్రెస్ రాజ కుటుంబానికి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఏటీఎంలుగా మారిపోయాయి. మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతుంటే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వసూళ్లకు పాల్పడుతున్నది. మహారాష్ట్రలో ఎన్నికల కోసం తెలంగాణ, కర్ణాటకలో వసూళ్లు రెట్టింపయ్యాయని ప్రజలు చెప్తున్నారు. కర్ణాటకలోని లిక్కర్ వ్యాపారుల నుంచి రూ.700 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి.' అని మోదీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో మోదీ ఆరోపణలను సీఎం సిద్ధరామయ్య ఖండిరచారు. నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి ఆశ్చర్యపోయానన్నారు. 'మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేస్తూ.. కర్ణాటక కాంగ్రెస్ ఎక్సైజ్ శాఖలో కుంభకోణానికి పాల్పడిరదని మోదీ ఆరోపించారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లో ఖర్చుచేసేందుకు రూ.700 కోట్లు సమీకరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. ఈరోజు నేను ప్రధానికి ఓ సవాల్ విసురుతున్నా. ఆయన చేసిన ఆరోపణలను నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా. నిరూపించకపోతే ఆయన పాలిటిక్స్ నుంచి తప్పుకోవాలి' అని సిద్ధరామయ్య అన్నారు. కాగా, కర్ణాటక వైన్ మర్చెంట్స్ అసోసియేషన్ ఇటీవల ఎక్సైజ్ విభాగంపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్‌ను లక్ష్యంగా చేసుకుంది. లైసెన్సులు మంజూరు చేసేందుకు, ట్రాన్స్‌ఫర్ల కోసం రూ. 30 లక్షల నుంచి రూ. 70 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఆరోపించింది. గత ఏడాది కాలంలో ఇలా 1000 లైసెన్సులను అక్రమంగా కేటాయించారని, ఫలితంగా రూ. 300-700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించింది.



# కీచక ఉపాధ్యాయుడిపై వేటు పడింది



బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరసనకు దిగిన విద్యార్థులు



పాఠశాల మైదానంలో బైఠాయించిన హెడ్మాస్టర్ ఝాన్సీ రాణితో మాట్లాడుతున్న ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్



ఎన్. వేణుగోపాల్



ఎం ఈ ఓ శంకర్ రాథోడ్

బుద్వేల్, నవంబరు 11 (ప్రభాత ఉదయం): విద్యార్థులకు దిశానిర్దేశం చేయాల్సిన ఉపాధ్యాయుడు వృత్తికే మాయని మచ్చలా ప్రవర్తించాడు. విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి, సమాజంలో మంచి పౌరుడిగా తీర్చి దిద్దాల్సిన టీచర్.. కీచకుడిగా వ్యవహరించాడు. ఎన్ని సార్లు అతని పై ఫిర్యాదు వెళ్లిన ప్రవర్తనలో మార్పు తెచ్చుకోలేదు. చిన్నారుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థినీలతో అసభ్యంగా ప్రవర్తించడం తో పాటు ప్రధానోపాధ్యాయురాలుతో దురుసుగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడు సస్పెన్షన్ కు గురయ్యాడు.విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, సహచర ఉపాధ్యాయులతో దురుసుగా మాట్లాడటం, ప్రధానోపాధ్యాయురాలు అని కూడా చూడకుండ నీ అమ్మ అంటు బూతులు తిడుతూ కొట్టడానికి పై పైకి వెళ్తున్న ఓ ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలని కోరుతు సోమవారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు నిరసనకు దిగారు.పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కె.ఎల్ ఝాన్సీరాణి, సహచర ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఎండీ ఖాలేద్. వి.అంజనేయులు, రుహీ, మధుకర్ రెడ్డి సుష్మ, సుజాత, సత్తయ్యలు తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి. బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) గా ఎన్.వేణుగోపాల్ రావు విధులు నిర్వహిస్తున్నాడు. అతను దివ్యాంగుడు. అదే సాకుతో ఆయన పాఠశాలకు సమయానికి రాకపోవడం జరుగుతుంది. 2018 నుంచి ఇప్పటి వరకు ఉదయ కాలం జరిగే ప్రేయర్ కు రాలేదు. క్లాసులు సరిగ్గా తీసుకోకపోవడం, ఏమైన అంటే ఉపాధ్యాయులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం చేస్తుంటాడని వాపోయారు. తరగతి గదులలో బాలికలను తాకరాని చోట తాకుతూ తొడలపైన కూర్చొబెట్టుకోవడం, వారి తో అసభ్యంగా ప్రవర్తించడం లాంటి పనులకు పాల్పడుతుంటాడన్నారు. స్పెషల్ క్లాస్ పేరుతో బాలికలతో మాత్రమే మాట్లాడుతూ ఉంటాడన్నారు. అలా చేయవద్దని సూచిస్తే ప్రధానో పాధ్యాయురాలు అని కూడా చూడకుండ నీ అమ్మ అంటు బూతులు తిడతాడని వాపోయారు. అవసరం లేని సమయంలో స్పెషల్ క్లాసులు సాయంత్రం ఏడు గంటల వరకు తీసుకుంటానని చెబుతాడని, వద్దంటే గొడవ చేస్తాడని వాపోయారు. ఇదే విషయమై తాము గతంలో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి, రాజేంద్రనగర్ మండల విద్యాధికారికి పిర్యాదు చేశామన్నారు. ప్రస్తుతం డీఈఓ ద్వారా స్పెషల్ క్లాసులు తీసుకోవాలని ఆదేశాలు వచ్చాయని, ఇప్పుడు స్పెషల్ క్లాసులు అందరు విద్యార్థులకు తీసుకోమని కోరితే నేను తీసుకోను ఎవరికి చెబుతారో చెప్పుకోండి అని దురుసుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి పాఠశాల ఆవరణలో నిరసన దిగారు.

**సీనియర్ అసిస్టెంట్ ఎన్.వేణుగోపాల్ రావు ను సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేసిన డీఈఓ :**

బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్ ) గా పనిచేస్తున్న ఎన్.వేణుగోపాల్ రావు విధి నిర్వాహణ లో నిర్లక్ష్యం వహించడమే కాకుండ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్ధించడం లాంటి ఆరోపణలపై విచారణ జరిపిన రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి.సుశీందర్ రావు సస్పెండ్ చేశారు. ఆర్సీ నెం/726/బీ6(ఏ4)/2024, తీదీ 11-11-2024 పేరుతో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.





ఆలయ కమిటీకి చెక్కున అందజేస్తున్న ఎస్ఐ మంజునాథరెడ్డి

## కార్తీకమాసం పూజల్లో పాల్గొన్న ఎస్ఐ మంజునాథరెడ్డి దంపతులు

కొత్తకోట, నవంబర్ 11 (ప్రభాత ఉదయం): కొత్తకోట కానాయపల్లి శ్రీకోటి లింగేశ్వరదత్తదేవస్థానము ధ్యాన మందిరంలో జరిగే కోటిలింగాల ప్రతిష్టలో ఎస్సై మంజునాథరెడ్డి దంపతులు పాల్గొన్నారు. కార్తీకమాసంలో తేది 2 వ తేదీ నుండి 17 తేదీ వరకు శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము ధ్యాన మందిరంలో జరిగే కోటిలింగాల ప్రతిష్టలో పాల్గొనేందుకు సోమవారం కొత్తకోట పట్టణ ఎస్సై, ఎస్.మంజునాథరెడ్డి, ఆయన సతీమణి పూజిత కుమారులు విహాన్ రెడ్డి , జెశ్విన్ రెడ్డి లు 27116/- వ్రాయించి పేర్లు వ్రాయించుకొన్నారు. నభూతో నభవిష్యతి అన్న రీతిలో జరిగే కోటిలింగాల ప్రతిష్టలో పాల్గొనేందుకు పేర్లు వ్రాయించుకొని శివానుగ్రహం సులభతరం చేసుకొన్న వీరికి పరమేశ్వరుని కృపతో అష్టైశ్వర్యాలు , సిరిసంపదలు , ఆయురారోగ్యాలు , సుఖసంతోషాలు చేకూర్చాలని వేద పండితులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



రాజేంద్రనగర్, నవంబరు 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పరపల్లి వాంబే గృహ సముదాయం విద్యుత్ లీడర్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5:00 వరకు వాంబే కాలనీ పరిసర ప్రాంతాలలో ఈ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.



సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న

## సమగ్ర కుటుంబ సర్వే పనితీరును పరిశీలించిన జోనల్ కమిషనర్

బుద్వేల్, నవంబరు 11 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే పనితీరు ను సోమవారం గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ తో కలసి పరిశీలించారు. పూర్తి వివరాలు సేకరించాలని సిబ్బందికి సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే లో ఎదురౌతున్న ఇబ్బందులను ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు.



పదవి విరమణ చేసిన ఎం నాగేశ్వరయ్యను సన్మానిస్తున్న బాల్యమిత్రులు



1980-1981 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక

## ఆర్టీసీలో పనిచేసి పదవి విరమణ చేసిన యం నాగేశ్వరయ్యను సన్మానించిన బాల్య మిత్రులు

పెబ్బేర్, నవంబర్ 11(ప్రభాత ఉదయం) పెబ్బేర్‌కు చెందిన ఎం నాగేశ్వరయ్య హైదరాబాదులో ఆర్టీసీలో కండక్టర్‌గా పని చేస్తూ పదవీ విరమణ చేసిన సందర్భంగా బాల్య మిత్రులు సన్మానించారు. సోమవారం ఎం నాగేశ్వరయ్య పెబ్బేర్ హైదరాబాదులో కండక్టర్ నిధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా పెబ్బేరు జడ్పీహెచ్ఎస్ 1980 81 బ్యాచ్ బాలమిత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మాజీ మార్కెట్ చైర్మన్ జి బుచ్చరెడ్డి, మాజీ జెడ్పిటిసి, పెబ్బేర్ జంబులాచారి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ డాక్టర్ పి భాస్కర్ రెడ్డి, టీచర్స్ జి శ్రీనివాసులు, బి శ్రీనివాసులు, ఆర్టీసీ శ్రీనివాస్ గౌడ్ ,సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ పి సాయి రెడ్డి, వ్యాపారవేత్త నాగరాజు, జయసింహారెడ్డి ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి,అడ్వకేట్ గోవర్ధన్ రెడ్డి, పోలీస్ శాఖ శ్రీ లోకనాథ్ రెడ్డి ,కే సత్యనారాయణ రెడ్డి, ఆర్టీసీ కంట్రోలర్ సంబు రవి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

గేటులో పడి చేతికి గాయం

## ఇంటి అద్దె విషయమై గొడవ

**యువతిపై కత్తితో దాడిచేసిన ఇంటి యజమాని కుమారుడు**



బుద్వేల్, నవంబర్ 11 (ప్రభాత ఉదయం): అత్తాపూర్‌లో పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. అత్తాపూర్ హసన్‌నగర్‌లోని జహంగీర్ భీ ఇంట్లో కొన్నేళ్లుగా అహమ్మద్ భీ కుటుంబం కిరాయికి లీజ్‌కు ఉంటుంది. లీజుకు సంబంధించి ఐదు లక్షల రూపాయలు అహ్మద్ భీ కుటుంబం జహంగీర్ బి కుటుంబానితో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఐదు లక్షలు తిరిగి ఇచ్చేంతవరకు తన ఇంట్లోనే కిరాయికి ఉండేలా ఒప్పందం చేసుకున్నారు. ఈమధ్య 4:50 లక్షలు జహంగీర్ బి కుటుంబం అహ్మద్ భీ కుటుంబానికి తిరిగి ఇచ్చింది. మరో 50 వేలు చేంతవరకు ఇల్లు ఖాళీ చేసేది లేదని అహ్మద్ భీ కుటుంబం జహంగీర్ బి కుటుంబానితో వాగ్వాదానికి దిగింది. ఇంటి యజమాని ఆ ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేశాడు.కిరాయి కడితేనే విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తానని అతడు చెప్పడంతో..వారిమధ్య వాగ్వాదం జరిగింది.అది కాస్త ఘర్షణకు దారి తీసింది.రెచ్చిపోయిన యజమాని కుమారుడు సాబేర్ అద్దెకు ఉంటున్న కుటుంబంపై కత్తితో దాడిచేశాడు.విచక్షణారహితంగా మహమ్మద్ భీ తల,చేతిపై పొడిచి తీవ్రంగా గాయపరిచాడు.దీంతో బాధితురాలిని స్థానికులు,కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక దవాఖానకు తరలించారు.అనంతరం అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## దేశానికి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చేసిన సేవలు ఎంతో గొప్పవి ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, నవంబర్11(ప్రభాత ఉదయం): మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ స్వాంతంత్ర్య సమరయోదుడని, భారత దేశానికి తొలి విద్యాశాఖ వ మంత్రి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టిప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్ ఆధ్వర్యంలో మౌలాన అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం హప్పీహోమ్స్ అపార్ట్మెంట్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మంచి పనులు చేసే వారిని సమాజం ఎప్పటికి గుర్తుంచుకుంటుందన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి ని దేశం నేషనల్ ఎడ్యుకేషన్ డే గా జరుపుకుంటుందన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచ కోవాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు బొక్క ప్రభాకర్రెడ్డి గోపాలక్రిష్ణ, సజ్జాద్నాస్సేన్, సయ్యద్ తపజుల్, సమీర్ ఖాన్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



బి ఆర్ ఎస్ నాయకులు యుగంధర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

## రామకృష్ణాపురం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, నవంబర్ 11(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామం బి ఆర్ ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి ని దేవరకద్ర నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరమశించారు. సోమవారం హైదరాబాద్ బి.యన్.రెడ్డి కాలనీలో రామకృష్ణాపురం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి కి కాళ్లకు చిన్నపాటి సర్జరీ అయినందున వారి అల్లుడు బాలకృష్ణారెడ్డి నివాసంలో విశ్రాంతి లో ఉన్న యుగంధర్ రెడ్డిని కలిసి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ లు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



చెక్కల గోదాములో అగ్ని ప్రమాదం

## చెక్కల గోదాము, ప్లాస్టిక్ స్క్రాప్ దుకాణాలలో అగ్ని ప్రమాదాలు

బుద్వేల్, నవంబరు11(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తా సమీపంలో మహీంద్రా షోరూమ్ వెనుకాల ఉన్న చెక్కల గోదాములో మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంద్ సంఘటనా స్థలానికి చేరుకుని రెండు ఫైరింజన్ల ద్వారా మంటలను ఆపివేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలిసింది. జనావాసాలకు అనుకుని, వివిధ దుకాణాలు ఉన్న చోట ఈ సంఘటన జరుగడంతో స్థానికులు భయాందోళనలకు గురైనారు. అనువంతిలేని పరిశ్రమలు, గోదాములను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు. ఎం ఎం వహడీలో.... రాజేంద్రనగర్ సర్కిల్ ఎం ఎం పహడీలో ప్లాస్టిక్ స్క్రాప్ గోదాములో సోమవారం మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన స్థానికులు అం మాపక శాఖకు సమాచారం ఇచ్చారు. రెండు ఫైరింజన్లు వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి నష్టం జరుగలేదు.

# మున్సిపల్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలి

కొత్తూరు, నవంబర్ 11(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి సోమవారం కొత్తూర్ మున్సిపల్ కమిషనర్ బాలాజీ కి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మున్సిపల్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు.ప్రభుత్వం 2021 సంవత్సరంలో జీవో నెంబర్ 60 విడుదల చేయడం జరిగింది అధికారులు ఆ జీవోను కూడా అమలు చేయకుండా పక్కన పెట్టడం జరిగింది ఇప్పటికైనా అధికారులు జీవో 60 ప్రకారం కార్మికులకు అనుస్కిల్డ్ ,పారిశుధ్యం చేసే కార్మికులు వస్తారు, స్కిల్డ్ కార్మికులు డ్రైవర్స్ , ఎలక్ట్రిషన్ , సూపర్వైజర్స్ , వాటర్ మాన్, వీరికి 19500 రూపాయలు కనీస వేతనాలు అమలు చేయాలి. హైస్కిల్డ్ కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్స్ , వర్క్ ఇన్స్పెక్టర్ , వీరికి 22,750 రూపాయలు కనీస వేతనాలు అమలు చేయాలి. అదే విధంగా గత ప్రభుత్వం 2023 మే డే రోజు పెంచిన



మున్సిపల్ కార్మికుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసి నాయకులు

1000 రూపాయలు కలిపి కనీస వేతనాలు మున్సిపాలిటీలలో అమలు చేయాలి. ప్రభుత్వం జీవోలు ఇచ్చిన అధికారులు అమలు చేయకపోవడం మరి దారుణం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు కార్మికులకు అమలు చేయాలి కమిషనర్ బాలాజీని కోరారు. కొత్తూరు మున్సిపాలిటీలో విధులు నిర్వహించే కార్మికులకు పని భారం తగ్గించాలని ఉదయం ఐదు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులకు పనిముట్లు ప్రతినెల ఇచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తూర్ మున్సిపల్ సంఘ అధ్యక్షులు కె జంగయ్య , ప్రధాన కార్యదర్శి జి సంజీవ, కార్మికులు రోజా, శ్రీను, అంజమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 11(ప్రభాత ఉదయం) మౌలాలి డివిజన్ పరిధిలోని ఆండాళ్ నగర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , సి.సి రోడ్డు పనులు, మహాత్మా గాంధీ నగర్ స్మశాన వాటికలో 17 లక్షలతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని,అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేస్తే ప్రజలు ఇబ్బంది పడుతారని, ప్రజలను ఇబ్బంది పెట్టిన వారెవరూ కూడా నాయకుడని అనిపించుకోరని అన్నారు, అదే విధంగా కాంట్రాక్టర్లు కూడా నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ప్రజల సొమ్ము వృధాగా పోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, అమీముద్దీన్, వెంకన్న, రాము యాదవ్, భాగ్యనంద్ రావు, ఉస్మాన్, సంతోష్ నాయుడు, సాదిక్,వంశీ ముదిరాజ్, సందీప్ పల్లపు, ఆది నారాయణ, జోగు శ్రీనివాస్ తదితరలున్నారు.



కార్తీక మాస పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## మహా శివుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 11(ప్రభాత ఉదయం) కార్తీక సోమవారం శుభ సందర్భంగా మాహా శివివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . మొదట నెరెడ్ మేట్ లోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాథ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం శివపురి కాలనీలోని శివాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కార్తీక మాసంలో శివుడి పూజలు చేసిన వారికి జీవితంలో అన్ని విజయాలే దక్కుతాయని, ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో కొంత సమయం దైవారధనకు కేటాయిస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందని,ఆరోగ్యపరమైన సమస్యలు కూడా రాకుండ ఉంటాయన్నారు



## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

గద్వాలటౌన్, నవంబర్ 11(ప్రభాతఉదయం) స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అని గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ అన్నారు. స్వాతంత్ర సమరయోధులు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి వర్యులు, భారతరత్న, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం గద్వాల పట్టణంలోని రాజీవ్ మార్గ్ లో గల మౌలానా అబ్దుల్ కలాం విగ్రహాన్నికి మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, ఎల్లప్ప, ఖలీం,భాస్కర్ యాదవ్,డిటిడిసి నర్సింహులు,గంజిపేట్ తిమ్మన్న, మహేష్, జమ్మిచేడు సురేష్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కౌసర్ బేగ్, వెంకటన్న,మధు, ఆంజనేయులు, కిఫాయిత్,చాంద్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో....

జాతీయ విద్యా దినోత్సవం, సందర్భంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, శ్రీను, రిజ్వాన్, సుధాకర్ ,నరహరి గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు గోవిందు సతీష్ , వంట భాస్కర్, సంగాల నర్సింహులు, గంట రమేష్, లక్ష్మన్న ,రామాంజనేయులు, ధర్మ నాయుడు, మధు ,అన్వర్ మోబిన్, కొత్త గణేష్, తుమ్మల నర్సింహులు యాదవ్, నాగేంద్ర యాదవ్, శంకర్ , నాగశంకర్, బాలాజీ, వీరేష్ గాంధీ, చిరు, ఫయాజ్, మొయినుద్దీన్, ప్రవీణ్, మోహన్ యాదవ్, నాగార్జున, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి: సీఐటీయు డిమాండ్

గద్వాల, నవంబర్ 11(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న వివోఏలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం గద్వాలలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో పనిచేస్తున్న వివోఏలకు మూడు నెలలకు ఒకసారి రెన్యువల్ పద్ధతి ఉండటం వల్ల వివోఎలు అభద్రతా భావానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ప్రభుత్వం ఇచ్చిన అన్ని పనులను సక్రమంగా నెరవేర్చినప్పటికీ, ఇంకా రెన్యూవల్ పద్ధతిని కొనసాగించడం ఎంత వరకు సమంజసకరమైన ప్రశ్నించారు వివోఎలకు అప్పగించిన బాధ్యతలు మాత్రమే కాక మాత్రమే కాక అనేక అదనపు పనులను చేయిస్తున్నారని కానీ ఉద్యోగ భద్రత మాత్రం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి మాట్లాడుతూ వివోఏలకు గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం గ్రామ సంఘం నుండి రావాల్సిన రూ. 3,000 అమలు కావడం లేదని అన్నారు. ప్రస్తుతం తాము సేర్ప్ నుండి రూ.5,000 వేతనం మాత్రమే తీసుకుంటున్నామని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుండి రూ.3,000 తీసుకోవాలని నిర్ణయించారని కానీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే వేతనాలు సైతం నెల నెల సక్రమంగా ఇవ్వకుండా వేధిస్తున్నారని దీనివల్ల వివోఎల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం జరిపామని రేపు రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలకు పిలుపునిచ్చిందని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివోఏలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు తిమ్మప్ప తిరుమల్ శ్రీనివాస్ వివోఏలు సురేష్, చంద్రాములు, అపర్ణ, మహేందర్,భీమేష్, విజయలక్ష్మి, హైమావతి పావని, రుతమ్మ, తదితరులు పాల్గొన్నారు.





శాకా ఆహారమే ముద్దు,మాంసం ఆహారము వద్దు అని ర్యాలీ నిర్వహిస్తున్న పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్

## శాకా ఆహారమే ముద్దు, మాంసం ఆహారము వద్దు

### పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్

కొత్తకోట, నవంబర్ 11(ప్రభాత ఉదయం) శాకాహారమే ముద్దు మాంసం హారము వద్దు అనే నిదానంతో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ పుట్టినరోజు సందర్భంగా కొత్త బంగారులోకం పిరమిడ్ ధ్యాన కేంద్రం , శ్రీ హనుమ పిరమిడ్ ధ్యాన శక్తి మహా క్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ధ్యాన, అహింసాధర్మ ప్రచార ర్యాలీ ని సోమవారం స్థానిక ఎస్సై మంజునాథ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధ్యానాభిలాషులు మాట్లాడుతూ... ప్రతి మనిషి ధ్యానం చేయాలని, మనశ్శాంతితో ఆనందంగా జీవించాలని అన్నారు, మాంసాహారం తినడం వల్ల బీపీ, గుండె జబ్బులు, పలు రకమైన వ్యాధులు వస్తాయని చెప్పారు. ప్రతి జీవికి జీవించే హక్కు ఉందని , ఏ జీవిని చంపరాదని ప్రతి ఒక్క జీవిని మన అన్నదమ్ముల చూసుకోవాలి తప్ప జీవహింస చేయరాదని అన్నారు. మీయొక్క జీవితమంతా ధ్యాన ప్రచారానికి , అహింసా ధర్మ ప్రచారానికి అంకితం చేసి ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి ప్రేరణగా నిలవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా , ప్రభాకరయ్య , సైదయ్య , రమేష్ , రామకృష్ణ , బంగ్లా ఆంజనేయరెడ్డి, తదితరులతో పాటు అధిక సంఖ్యలో ధ్యానులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




శంషాబాద్, నవంబర్ 11(ప్రభాత ఉదయం) షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మహాస విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన ముచ్చింతల్, స్వర్ణ భారత్ ట్రస్ట్, జిమ్స్ ఆస్పత్రి, జేబీఎం గార్డెన్, మదనపల్లి పాత తాండ, మేకల బండ తాండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతర్యామి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



## నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కోట వేణు గౌడ్

నార్షింగి, నవంబర్ 11(ప్రభాత ఉదయం) నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా కోట వేణు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన వేణు గౌడ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులుగా క్యాతం దశరథ్, సభ్యులుగా మోద్దు నరసింహ,బుడోలు రాజు, మామిల్ల శేఖర్ బాబు, అబ్దుల్ సాదిక్, ఏర్పుల కుమార్, మాచర్ల రాజు, దుర్గ పల్లి బాలరాజు, బీవీ లక్ష్మి,అనేగోని శ్రీకాంత్ గౌడ్, వి బాల్ రెడ్డి, తలారి ప్రేమ్ కుమార్, అరేకే మల్లేష్ లు నియమితులయ్యారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శంషాబాద్, నవంబర్ 11(ప్రభాత ఉదయం) షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మహాస విద్యుత్ సబ్బేషన్ పరిధిలో గల ప్రాంతాలైన ముచ్చింతల్, స్వర్ణ భారత్ ట్రస్ట్, జిమ్స్ ఆస్పత్రి, జేబీఎం గార్డెన్, మదనపల్లి పాత తాండ, మేకల బండ తాండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతర్యామి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.